క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని సివిల్-1 , వీఐపీ ఫీడర్, చిల్డ్రన్ ఆస్పత్రి ఫీడర్‌లో మరమ్మతు పనుల నిమిత్తం ఆదివారం ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహేష్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఏఈ కోరారు.

కోస్గి: పట్టణంలోని 33 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల కారణంగా కోస్గి సబ్ స్టేషన్ పరిధిలోని కోస్గి మున్సిపల్, గ్రామాలతో పాటు, పట్టణంలో సైతం విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని సూచించారు.

ట్రాక్టర్, బైక్ ఢీకొని యువకుడికి గాయాలు

కృష్ణా: మండలంలోని హిందుపూర్ శివారులో శనివారం సాయంత్రం ట్రాక్టర్, ద్విచక్రవాహనం ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. కర్ణాటకలోని దేవసూగూర్‌కు చెందిన యువకుడు (32) బైక్‌పై హిందుపూర్ నుంచి స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో ఎదురుగా ట్రాక్టర్ వచ్చి ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలైన యువకుడి చికిత్స నిమిత్తం రాయచూర్‌లోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై కృష్ణా ఎస్ఐ ఎండీ నవీద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సామర్థ్యానికి మించి కూలీలను తరలించొద్దు

మరికల్: పత్తి పనులకు వచ్చే కూలీలను వాహనాల్లో సామర్థ్యానికి మంచి తరలించొద్దని ఏఎస్ఐ మసుద్, షేక్ హుస్సేన్‌లు తెలిపారు. శనివారం సాయంత్రం పనులు ముగించుకొని బొలెరా, ఆటో, ట్రాక్టర్లలో వెళ్తున్న కూలీల వాహనాలను నిలిపి వారికి అవగాహన కల్పించారు. ఒకే వాహనంలో అధిక సంఖ్యలో కూలీలు వెళ్లినప్పుడు ప్రమాదం సంభవిస్తే ఎవరూ బాధ్యత వహిస్తారని డ్రైవర్లను ప్రశ్నించారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు రోడ్డు నింబంధనల ప్రకారం జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో రమేష్, దినేష్‌లు పాల్గొన్నారు.

విద్యార్థుల ఫుడ్ ఫెస్టివల్

మరికల్: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ బాలసభ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంటి దగ్గర స్వయంగా తయారు చేసుకొని వచ్చిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ ఆహార పదార్థాలలో మనిషి శరీరానికి కావాల్సిన పోషక విలువలపై విద్యార్థులు వివరించారు. పోషక విలువలతో కూడిన పప్పు, ఆకు కూరలు తీసుకుంటే ఆరోగ్య సమస్యలు రావని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ మనోరంజని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్య తీసుకోవాలి



మక్తల్: మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం తిని అస్వస్థతకు గురైన సంఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వినయ్, నగర కార్యదర్శి వంశీ, చరణ్‌రెడ్డి, సాయి కిషోర్, నిఖిల్, నిహాల్, సందీప్ పాల్గొన్నారు.

రైతుల పరిస్థితి అగమ్యగోచరం



కోస్గి: అమలు కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతిని రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ శ్యాసం రామకృష్ణ అన్నారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రైతు భరోసా నేటికి అందించకపోవడంతో రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేస్తున్నారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఊట్కూరు: ఎన్నికల ముందు గీతా కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం బిజ్వార్‌లో విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 5లక్షల కుటుంబాలు కల్లు గీతా వృత్తిపై ఆధారపడి జీవి స్తున్నాయన్నారు. సమావేశంలో వెంకటప్పగౌడ్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



కోస్గి బాలికల వసతి గృహంలో భోజనాన్ని పరిశీలిస్తున్న శిక్షణ కలెక్టర్ గరిమ నరుల

- రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ బెన్ సలాం
- స్కూల్స్, కస్తూర్బా, గురుకుల, హాస్టళ్లను తనిఖీ చేసిన అధికారులు

సాక్షి, నెట్‌వర్క్: కృష్ణా మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం, కస్తూర్బా పాఠశాలను శనివారం రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ సలాం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ధరణి పెండింగ్ కేసులపై తహసీల్దార్ దయాకర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తుండడంతో అక్కడి ఎస్ఓ శాలినిని అభినందించారు.

- మక్తల్ మున్సిపల్ పరిధిలోని యల్లమ్మకుంటలో బీసీ బాలుర హాస్టల్, ఎస్సీ హాస్టల్‌ను జిల్లా అడిషనల్ కలెక్టర్ బెన్ సలాం ఆకస్మిక తనిఖీ చేశారు. రాత్రి 8:20 గంటలకు మక్తల్ పట్టణంలో మైనార్టీ గురుకుల, యల్లమ్మకుంటల్లో బాలికల గురుకుల పాఠశాల, మక్తల్, ఊట్కూర్ గురుకుల బాలిక పాఠశాలలను ఆర్డీఓ రాంచందర్ నాయక్ తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో ఆర్డీఓ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.
- ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతోపాటు మెనూ ప్రకారం అందించాలని జిల్లా శిక్షణ కలెక్టర్ గరిమ నరుల సూచించారు. గుండుమాల్, కోస్గి మండలాల పరిధిలోని ప్రభుత్వ వసతి గృహాలను, నాచారం గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలను తనిఖీ చేశారు.
- మరికల్‌లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల, కస్తూర్బా పాఠశాలలో ఆర్డీఓ రామచందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన భోజనం ఆయన పరిశీలించారు.

నర్వ కేజీబీవీని ఆర్డీఓ రాంచందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ శ్రీనువాసులు, రెవెన్యూ సిబ్బంది, కేజీబీవీ ఎస్ఓ శిరీష, ఉపాధ్యాయినీలు తదితరులున్నారు.

- ధన్వాడ మండలంలోని గోటూర్ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి గాయత్రి తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.
- ధన్వాడ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను మండల ప్రత్యేక అధికారి డీఆర్‌డీఓ మొగులప్ప తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి అధికారులు భోజనం చేశారు.
- దామరగిద్ద మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల ప్రత్యేకాధికారి బాలమణి, తహసీల్దార్, ఎంపీడీఓల బృందం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం జీపీఎస్, సీపీఎస్ పాఠశాలలోను భోజనాన్ని పరిశీలించారు.
- ఆర్‌డీఓ రామచందర్ తహసీల్దార్ రాజుతో కలిసి ఊట్కూరు, బిజ్వార్, పులిమామిడి తదితర పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. కేజీబీవీలో తనిఖీ చేశారు.



మక్తల్‌లో హాస్టల్‌లో అడిషనల్ కలెక్టర్ బెన్ సలాం



మరికల్‌లో గురుకులలో ఆర్డీఓ రామచందర్



దామరగిద్ద విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

మాదిరి ఎన్నికలతో విద్యార్థులకు అవగాహన

కృష్ణా: పాఠశాలలో నిర్వహించే మాదిరి ఎన్నికల ద్వారా విద్యార్థులకు భారతదేశంలో జరిగే అన్ని రకాల ఎన్నికలపై అవగాహన కలుగుతుందని ఉపాధ్యాయులు అన్నారు. శనివారం మండలంలోని కున్సి ఉన్నత పాఠశాలలో మాదిరి ఎన్నికలు నిర్వహించి పాఠశాలకు విద్యార్థి లీడర్‌ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నుంచి అభ్యర్థికి గుర్తు కేటాయించడం, నామినేషన్, ఉపసంహరణ, బ్యాలెట్ విధానం, ఆ తరువాత ప్రమాణ స్వీకారం తదితర అంశాలను పూర్తిస్థాయిలో నిర్వహించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం సంతోషి, ఉపాధ్యాయులు నర్సింహులు, నరేందర్, రమేష్, ఖాసీం ఆలీ, ఉషా, సౌమ్య, భారతి, నాగేష్ పాల్గొన్నారు.



కున్సి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మాదిరి ఎన్నికలు, పాల్గొన్న విద్యార్థులు

నేడు రక్తదాన శిబిరం

మరికల్: మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆదివారం హుతాత్మ దివస్ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం కోసం మనం దానం చేసే రక్తం ఎంతో విలువైందన్నారు. అధిక సంఖ్యలో యువత పాల్గొన్ని రక్తదాన కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నారాయణపేట: జిల్లా కేంద్రంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, గంజాయి డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని శనివారం ప్రజలకు పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాలు, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం పలు సామాజిక అంశాలపై ప్రజలకు వివరించారు. అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, ఏఈ నారాయణ, కానిస్టేబుల్ సంతోష్, సృజన పాల్గొన్నారు.

ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

కోస్గి రూరల్: 18 ఏళ్లు నిండిన యవతీ, యువకులు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల బూత్‌స్థాయి ఎన్నికల సిబ్బంది ఓటరు నమోదు దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు.

పాఠశాలకు ఎల్ఈడీ టీవీ వితరణ



మాగనూర్: మండలంలోని వడ్వాట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి జి మహేందర్ పాఠశాలకు రూ.14 వేల విలువ గల ఎల్ఈడీ టీవీని వితరణ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుంటగారి గోవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఈ ఎల్ఈడీ టీవీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. టీవీ వితరణ చేసిన మహేందర్‌ను అభినందించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా డేటా నమోదు చేయాలి

మాగనూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా మాగనూర్ మండలంలో మొత్తం ఇప్పటి వరకు ప్రస్తుతం 30 మంది ఆపరేటర్ల సహయంతో సేకరించిన డేటాను ఎంపీడీఓ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని ఎంపీడీఓ రహమతుద్దీన్ తెలిపారు. డేటా ఎంట్రీ ఈ నెల 30వ తేదీ వరకు పూర్తి చేయాల్సి ఉందన్నారు. డేటా ఎంట్రీ చేస్తున్న సిబ్బంది ఎలాంటి తప్పులకు అవకాశాలు ఇవ్వరాదని తెలిపారు. రోజుకు 25 ఫైల్స్ మాత్రమే ఎంట్రీ చేయాలని, అలా అయితే తప్పులకు అవకాశం ఉండదన్నారు. ఏమైనా సందేహాలుంటే అధికారులను సంప్రదించాలన్నారు.



కార్యాలయంలో డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ రహమతుద్దీన్

సదర్ ఉత్సవాలను విజయవంతం చేద్దాం



సదర్ సయ్యాట కరపత్రాన్ని విడుదల చేస్తున్న యాదవ సంఘం నాయకులు

నారాయణపేట ఎడ్యుకేషన్/మద్దూరు: జిల్లా కేంద్రంలో 25న నిర్వహించే యాదవుల సదర్ ప్రదర్శనను విజయవంతం చేయాలని యాదవ మహాసభ నాయకులు పిలుపునిస్తూ సదర్ సయ్యాట కరపత్రాన్ని ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలో మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి జిల్లాలోని యాదవ బంధు మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సదర్ ఆహ్వాన కమిటీ అధ్యక్షులు బాలప్ప యాదవ్, కన్వీనర్ రఘువీర్ యాదవ్,యాదవ మహాసభ జిల్లా కన్వీనర్ తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

- అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో 25న నిర్వహించే సదర్ ఉత్సవ సమ్మేళనం విజయవంతం చేద్దామని సదర్ ఉత్సవ కమిటీ మండల నాయకులు సొట రాములు, వెంకటయ్య, నాగులు, లాలప్ప, అశోక్, హన్మంతులు తెలిపారు. జిల్లా కేంద్రంలో మొట్టమొదటి సారిగా నిర్వహించే ఉత్సవాలకు అన్ని వర్గాల వారు హాజరై జయప్రదం చేయాలని సూచించారు.

అడిషనల్ కలెక్టర్‌కు విద్యార్థినుల మొర

మాగనూర్: పేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నోట్ పుస్తకాలు పూర్తిస్థాయిలో చేరడం లేదని, వాటిని మధ్యలోనే విక్రయిస్తున్నారని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ బెన్ సలాంతో విద్యార్థినులు మొరపెట్టుకున్నారు. కస్తూర్బా పాఠశాల సమస్యలకు నిలయంగా మారిందని విన్నవించారు. అనంతరం మాగనూర్ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన బిల్లుల విషయంలో నిర్లక్ష్యం వహించిన ఎంఐఎస్ స్వప్నకు మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. కస్తూర్బా పాఠశాలలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కస్తూర్బా ఎస్ఓ రాధికపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ రహమతుద్దీన్, ఆర్ఐ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జన పోస్టర్ విడుదల



మాలల సింహగర్జన పోస్టర్‌ను విడుదల చేస్తున్న మాల సంఘం నాయకులు

కృష్ణా/మద్దూరు: డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే మాలల సంహగర్జన సభను విజయవంతం చేయాలని అంబేడ్కర్ సంఘం మండల నాయకుడు ముడుమాల్ కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలో బహిరంగసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం మక్తల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పోస్టర్ విడుదల చేశారు. ఇందులో నాయకులు తంగిడి అనిల్, కాద్రపతి నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

- మాలల సింహగర్జన పోస్టర్‌ను మద్దూరులో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా నాయకులు హన్మంతు, కన్నప్ప, రాములు, బ్యాగరి కిష్టప్ప తదితరులు విడుదల చేశారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాల సంఘం నాయకులు విజయ్, బ్యాగరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

'అటల్' ల్యాబ్ నిర్వహించాలి

ధన్వాడ: తెలంగాణ మోడల్ పాఠశాలలో దాదాపు రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను విద్యార్థులకు అందని ద్రాక్షలా చేస్తున్నారని, వెంటనే విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని కోరుతూ శనివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా చేశారు. మండల కన్వీనర్ రవి మాట్లాడు తూ రూ.10లక్షలతో ఆటల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసి 5 ఏళ్లు గడుస్తున్నా, విద్యార్థులకు వాటిని అందుబాటులోకి తేవడం లేదన్నారు. ఇందులో బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై రైతులు అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న న్యాయవాది లక్ష్మీగణపతి గౌడ్

నారాయణపేట: ప్రతి రైతు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ లక్ష్మీగణపతి గౌడ్ సూచించారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నారాయణపేట మండలంలోని సింగారం, జాజాపూర్ రైతువేదికలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నకిలీ ఎరువులు మందులు విక్రయిస్తుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఉచిత న్యాయ సలహాలు కోసం 15100 కు ఫోన్ చేస్తే తెలుపుతారన్నారు. కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, అసిస్టెంట్ నాగేశ్వరి, న్యాయవాది కాలేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి



జిల్లా ఆస్పత్రిలో వైద్యాధికారితో మాట్లాడుతున్న పీవైఎల్ నాయకులు

నారాయణపేట: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రులు టెస్టుల పేరుతో సామాన్య ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నాయని, వాటిని అరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వర్, ప్రతాప్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువజన మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగు పరచాలని నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులను సందర్శించారు. కార్యక్రమంలో ప్రజా, మహిళా సంఘాల నాయకులు రాము, శ్రీకాంత్, మధు, శ్రీను జిల్లా నాయకులు సునీత, సరళ, సత్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర అమలు చేయాలి

నారాయణపేట: రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర స్వామినాథన్ సిఫారసుల మేరకు నిర్ణయించి అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నేత బి యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి కొనుగోలు వివరాలను రైతులను వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందకపోవడంతో రైతులు తీవ్ర నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతులకు ఎలాంటి మేలు జరగడం లేదన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం సేకరిస్తున్న భూములకు 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ నవంబర్ 26న జరిగే నిరసన ర్యాలీలో రైతులు కార్మికులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రజా, రైతు సంఘాల నాయకులు నరసింహ, జి.వెంకట్రాములు, అశోక్, నారాయణ, శివకుమార్ ప్రకాష్, వెంకటప్ప, రాములు, బాలకృష్ణ పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన తహసీల్దార్



హిందుపూర్ పోలింగ్ బూత్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్ దయాకర్‌రెడ్డి

కృష్ణా: మండలంలోని హిందుపూర్, కృష్ణా గ్రామాల్లో 83, 84, 85 పోలింగ్ బూత్‌లను శనివారం తహసీల్దార్ దయాకర్‌రెడ్డి, ఆర్ఐ అమర్‌నాథ్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మదన్‌మోహన్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు తమ పేర్లను ఓటర్‌లిస్ట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. గ్రామాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, వీఆర్ఏలు ప్రజలకు తెలియజేయాలని కోరారు.

ఘనంగా సత్యసాయి జయంతి

నారాయణపేట/ఊట్కూర్: పట్టణంలోని శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 99వ జయంతి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సునీత భగవాన్ శ్రీ సత్య సాయి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, సామూహిక సత్య సాయి వ్రతాలు ప్రారంభించారు. అనంతరం వేంకటేశ్వర కంటి వైద్యశాల వారితో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, పేదవారికి దుస్తులు అందజేశారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ చిట్టెం మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ సరాఫ్ నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

- ఊట్కూరు మండల కేంద్రంలో సత్యసాయి సేవా ఆధ్వర్యంలో సత్యసాయి జయంతిని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు అందించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్‌రెడ్డి, డా భవాని, భక్తులు విశ్వనాథ్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, విశ్వనాథ్ పాల్గొన్నారు.



కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పేటలో బీజేపీ విజయోత్సవాలు



పేటలో విజయోత్సవం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

నారాయణపేట: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. సెంటర్‌చౌక్‌లో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ విజయం హిందూవాదుల విజయమన్నారు. కార్యక్రమంలో రఘువీర్ యాదవ్, రఘురామయ్య గౌడ్, సిద్ది వెంకట్ రాములు, నందు నామాజీ, ఆశప్ప, గోపాల్ యాదవ్, వై.నారాయణ రెడ్డి, మిర్చి వెంకటయ్య, అపిరెడ్డిపల్లి రాము, శ్రీనివాస్, సత్యనారాయణ, అశోక్, జగదీష్ పాల్గొన్నారు.

కోస్గిలో.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడంపై ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. శివాజీ చౌరస్తాలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో బంటు రమేష్, కొడంగల్ కో కన్వీనర్ రాంబాబు, మండల అధ్యక్షుడు సీబీ వెంకటేష్, నాయకులు బద్రీనాథ్, గుండుమాల్ హోటల్ భాస్కర్, ప్రశాంత్, సంపల్లి శ్రీను, భరత్, విజయ్, దేవయ్య, గంగిరెడ్డి పాల్గొన్నారు.

జార్ఖండ్ విజయం హర్షణీయం

కోస్గి రూరల్: జార్ఖండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కూటమి విజయం, మరో వైపు వాయనాడ్‌లో ప్రియాంకగాంధీ అత్యధిక మేజార్టీతో గెలవడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్‌కుమార్, మండల అధ్యక్షులు రఘువర్ధన్‌రెడ్డి తెలిపారు. శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్నా అరాచక విధానాలను ఎండ గట్టేందుకు పార్లమెంట్‌లో బలం చేకురిందన్నారు. అనంతరం శివాజీ చౌరస్తాలో బాణా సంచా కాల్చి సీట్లు పంచారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్రీనివాస్, ఇంద్రీస్. తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులను మినహాయించాలి

మక్తల్: మధ్యాహ్న భోజన పథకంలో పాఠశాల హెచ్ఎంలను, ఉపాధ్యాయులను మినహాయించాలని మండల ప్రత్యేక అధికారి సుధాకర్, ఎంఈఓ అనిల్‌గౌడ ఎంపీడీఓ రమేష్‌లకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. మధ్యాహ్న భోజన పథకం, అమ్మ ఆదర్శ కమిటీ, అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని కోరారు. కార్యక్రమంలో గజిటెడ్ ఉపాధ్యాయులు నాగేశ్వరయ్య, వెంకటయ్యగౌడ్, చంద్రకళ, జాకీర్, అమీరొద్దీన్, రవీందర్, గురుపసాదయ్య, వెంకట్‌రెడ్డి, హన్మంతుగౌడ పాల్గొన్నారు.